# సైన్యం కోసం విరాళాలు ఇద్దాం

కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు – 9971387500, జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ – 9643723157, సిహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ – 9949351270. ఎవరికైనా ఎటువంటి సహాయం కావాలన్నా పైన పేర్కొన్న నెంబర్లలో సంప్రదించవచ్చని ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్ తెలిపారు. తెలంగాణ పౌరుల భద్రత కోసం ఈ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

# టర్కీ డ్రోన్లతో పాక్ దాడులు

కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. భారత గగనతలంలోకి పాకిస్తాన్ యుద్ధ విమానాలు, డ్రోన్లు వచ్చాయని కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. 300 నుంచి 400 డ్రోన్లతో పాకిస్తాన్ దాడులు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో ఎల్ఓసీ వెంబడి పాక్ నాన్‌స్టాప్‌గా దాడులకు తెగబడుతోందని వివరించారు. ఈ కాల్పులకు ప్రతీకారంగా భారత్ చేసిన దాడుల్లో పాక్ సైన్యానికి తీవ్ర నష్టం జరిగినట్లు చెప్పారు. భారత్‌లోని 36 చోట్ల దాడులు చేసేందుకు ఈ 400 డ్రోన్లను పాకిస్తాన్ ప్రయోగించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అయితే ఈ డ్రోన్లను ఎక్కడికక్కడ భారత డిఫెన్స్ వ్యవస్థ కుప్పకూల్చినట్లు వివరించారు.భారత్‌లోని కీలక నగరాలు, ఎయిర్‌పోర్టులు, ఆర్మీ బేస్‌లను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ ఈ దాడులు చేసినట్లు సోఫియా ఖురేషీ చెప్పారు. దాడుల సమయంలో భారత్ ఎయిర్‌స్పేస్‌ను మూసివేయగా పాకిస్తాన్ మాత్రం మూసివేయలేదని ఆధారాలతో సహా భారత్ ప్రపంచ దేశాల ముందు ఉంచారు. పౌర విమానాలను రక్షణగా వాడుకుని పాకిస్తాన్ దాడులకు దిగినట్లు తెలిపింది. భారత్ వైపు గగనతలాన్ని మూసివేయగా కరాచీ, లాహోర్ ప్రాంతాల్లో ఎయిర్‌స్పేస్ మూయలేదని పేర్కొన్నారు.ఈ దాడులకు ప్రతిగా భారత్ చేసిన దాడుల విషయంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సంయమనం పాటించిందని తెలిపారు. పౌర విమానాల్లో ప్రయాణిస్తున్న విదేశీ ప్రయాణికులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి దాడులకు దిగిందని చెప్పారు. అయితే దాడి చేసిన డ్రోన్లు టర్కీకి చెందిన అసిస్‌గార్డ్ సోంగర్ డ్రోన్లుగా ప్రాథమిక దర్యాప్తులో ఫోరెన్సిక్ టీమ్ గుర్తించినట్లు వెల్లడించారు. భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను పరీక్షించడం, భారత ఇంటెలిజెన్స్ డేట్ను సేకరించడమే లక్ష్యంగా పాకిస్తాన్ ఈ దాడులు జరిగాయని విక్రమ్ మిస్రీ తెలిపారు.

## తెలుగు జవాన్ మురళీ నాయక్ వీర మరణం

జవాన్‌ను మురళీ నాయక్‌గా గుర్తించారు. వీర జవాన్‌ది ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కల్లి తండా. గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయినట్లు సమాచారం. శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం రానున్నట్లు తెలుస్తోంది. కాగా, వీర జవాన్ మురళీ నాయక్ సోమందేపల్లి మండలం నాగినాయని చెరువుతండాలో పెరిగాడు. సోమందేపల్లిలోని విజ్ఞాన్ స్కూల్‌లో చదివాడు. జవాన్ మృతితో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో స్వగ్రామం కల్లితండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దేశ సైన్యానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలి

హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన కేటీఆర్, "ఖమ్మం జిల్లా ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్‌కు ఓటేశారు, ఇప్పుడు ఆ మార్పు ఎక్కడ కనబడుతోంది?" అని వ్యాఖ్యానించారు. "మా పరిపాలనపై కొద్దిగా బోర్ కొట్టి, వారికి ఓట్లు వేశారు. ఇప్పుడు ఏమైంది?" అని ప్రజలనుద్దేశించి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని, వారిని నిలదీసి తీరుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. "రేవంత్ రెడ్డి అంత నికృష్ట ముఖ్యమంత్రిని చూడలేదు. ఢిల్లీలో ఆయనకు అపాయింట్‌మెంట్లు దొరకడం లేదని, అక్కడ ఆయన్ను చెప్పులు ఎత్తుకుపోయేవాడిగా, దొంగలా చూస్తున్నారని అంటున్నారు. దొంగను దొంగలా కాకుండా మరెలా చూస్తారు?" అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్ కూడా ఇటువంటి దుర్మార్గులు అధికారంలోకి వస్తారని ఊహించి ఉండరని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో ప్రజలకు మంచి అవకాశం వస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. ఈ ఎన్నికల కోసం బీఆర్‌ఎస్ శ్రేణులు సీరియస్‌గా పనిచేయాలని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలన్నింటినీ గెలుచుకుని గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జులై 10న హంద్రీనీవా నీరు విడుదల

అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను.ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు.నీరు ఉంటేనే ఏదైనా సాధ్యం. నీటి వనరుల కోసం హంద్రీనీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు." అని ముఖ్య మంత్రి అన్నారు.

### మీలో ఆనందానికి హంద్రీనీవానే కారణం

" 2014-19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12, 441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవాలో రూ. 4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్‌లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి, జీడిపల్లి ప్రాజెక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రీనీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రీనీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది. ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్, మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్థకమవుతుంది " అంటూ చంద్రబాబు నాయుడు ఎమోషనల్ అయ్యారు.

## నా జీతం.. మీ జీవితం కోసం

పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు నేనున్నానని ఆదుకున్నారు. నియోజకవర్గంలోని అనాథ పిల్లల కోసం తన జీతం నుంచి ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున ఇచ్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అంతేకాక ఇంటి వద్దనే రూ. 5000 పంపిణీ చేస్తామని ప్రకటించారు. మిగతా మొత్తాన్ని వారి బాగోగులకే ఖర్చు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం 32 మంది అనాథ పిల్లలకు పవన్ కల్యాణ్ స్వయంగా సాయం అందించారు. ఈమేరకు పవన్ కీలక ప్రకటన చేశారు. తాను పదవిలో ఉన్నంత కాలం ఈ సాయాన్ని అందిస్తానని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం తన బాధ్యతని తెలిపారు. ఈ మేరకు మంగళగిరిలోని జనసేన క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 అందించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా అందించారు పవన్. మిగిలిన పది మందికి జిల్లా అధికారుల ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామన్నారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులకే ఖర్చు చేయనున్నట్లు ఈ మేరకు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అనాథ పిల్లలకు ఇంటికే వచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత' ఎఫెక్ట్

తక్షణ ఆర్థిక సహాయంగా చెక్కులను ఎస్పీ అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సంయుక్తంగా గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న 'ఆపరేషన్ చేయూత' వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలుసుకున్న వీరు, మావోయిజం మార్గాన్ని వీడి, తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నారని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ కేడర్ల మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోతున్నారని ఎస్పీ పేర్కొన్నారు. లొంగిపోయిన వెంటనే వారికి అందాల్సిన ప్రతిఫలాలను తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసులు అందజేస్తున్నారని వారు గ్రహించారని, ఇప్పటికే లొంగిపోయిన వారు ప్రభుత్వ సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబాలతో శాంతియుత జీవితం గడుపుతున్నారని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు కొత్తగూడెం పోలీసుల ఎదుట 265 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయినట్లు ఎస్పీ వెల్లడించారు.కొంతకాలంగా నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీ గిరిజనుల మద్దతు, విశ్వాసం కోల్పోయిందని, వారి కాలం చెల్లిన సిద్ధాంతాలతో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఎస్పీ ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తాము మనగడ సాగించలేమని వారు భావిస్తున్నారని అన్నారు. "అమాయక గిరిజనులు జీవనోపాధి కోసం నిత్యం తిరిగే ప్రాంతాల్లో ల్యాండ్‌మైన్లు అమర్చి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యల వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు అమాయక గిరిజనులను పోలీసు ఇన్ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు హత్య చేస్తున్నారు, హింసిస్తున్నారు" అని రోహిత్ రాజు తెలిపారు. జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలనుకునే పార్టీ సభ్యులు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా జిల్లా ఉన్నతాధికారులను వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, నేరుగా గానీ సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన పార్టీ సభ్యుల జీవనోపాధికి, పునరావాసానికి ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రయోజనాలు అందేలా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. "తెలంగాణ ప్రాంతానికి చెందిన అగ్రశ్రేణి మావోయిస్టు నాయకులు జనజీవన స్రవంతిలో కలవాలనుకుంటే, వారికి ప్రత్యేక నగదు పురస్కారాలు, ఇతర పునరావాస సౌకర్యాలు తక్షణమే అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుంది" అని ఆయన తెలిపారు.

# మిస్ వరల్డ్ పోటీలకు సర్వం సిద్ధం

ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా తెలంగాణలో 72వ మిస్ వరల్డ్-2025 పోటీలు మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయి. ఈ పోటీలు భారతదేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నేడు ప్రారంభం కానుండగా గురువారం సాయంత్రం వరకు 109 దేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీదారులు, నిర్వాహక బృందం, సిబ్బంది హైదరాబాద్ చేరుకున్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సందిగ్ధంలో పడింది. విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం పోటీలపై ఉండనుంది.116 దేశాల నుండి వచ్చే అందాల పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు. షెడ్యూల్ ప్రకారం పోటీదారులు నాగార్జునసాగర్, చార్మినార్, వరంగల్, యాదగిరిగుట్ట వంటి సుదూర ప్రాంతాల్లో పర్యటించాల్సి ఉంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో వారికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయటం కష్టమైన పని నిపుణులు అంటున్నారు.భారత్-పాక్ ఉద్రిక్తతల కారణంగా విమాన మార్గాలు మారే లేదా సర్వీసులు రద్దయ్యే అవకాశం ఉంది. ఇది మిస్ వరల్డ్ పోటీదారుల రాకపోకలపై ప్రభావం చూపవచ్చు. కొందరు మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ హఠాత్తుగా ఏర్పడే అంతరాయాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు చేయాల్సి రావచ్చు. పాకిస్థాన్‌లోని అమెరికా పౌరుల విషయంలో ట్రంప్ చేసిన సూచనల నేపథ్యంలో ఇతర దేశాలు కూడా తమ పౌరుల భద్రత గురించి ఆందోళన చెందుతున్నాయి. ఇది మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం భద్రతా చర్యలు చేపట్టినప్పటికీ హైదరాబాద్‌లోని కీలక సంస్థలు, ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. మూడు వారాల పాటు పూర్తి భద్రత కల్పించడం సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో పోటీల కొనసాగింపుపై కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండు

చేరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జర్నలిస్టులకూ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా ప్రకటించారు. నాంపల్లి ప్రెస్ అకాడమీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇస్తామని.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మూతబడిన ప్రెస్ అకాడమీని ఈ నెల చివరి నాటికి తిరిగి ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పేదలకే కాకుండా జర్నలిస్టులకూ ఇండ్లు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలోని ప్రెస్ అకాడమీలో నిర్వహించిన సమావేశంలో జర్నలిస్టు కుటుంబాలకు పెన్షన్, ఎక్స్ గ్రేషియా చెక్కులు పంపిణీ చేశారు. విధి నిర్వహణలో మరణించిన, అనారోగ్యాలతో బాధపడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు ఆయన స్వయంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద జర్నలిస్టులు, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల శిక్షణ కోసం మూతపడిన ప్రెస్ అకాడమీని అతి త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు లేదా భూమి లేని వ్యక్తులకు ఇంటి నిర్మాణం కోసం ఉచిత భూమి/సైట్ అందిస్తారు. ఆర్థిక సహాయం రూ. 5 లక్షలు ఇంటి నిర్మాణం కోసం అవసరమైన వారికి అందిస్తారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం కూడా ఇస్తారు. రేషన్ కార్డు ఆధారంగా లబ్ధిదారుడిని ఎంపిక ఉంటుంది. లబ్ధిదారుడు బీపీఎల్ కు దిగువన ఉన్న వారై ఉండాలి.

## చీకటి పడగానే బుసలు కొడుతున్న పాక్

రాష్ట్రాలపైనే డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఇందులో జమ్మూ, సాంబా, పంజాబ్ లోని పఠాన్ కోట్, ఫిరోజ్ పూర్, రాజస్థాన్ లోని పోఖ్రాన్ వంటి ప్రాంతాలు ఉన్నాయి. వీటిపై నిన్నటి తరహాలోనే టర్కిష్ డ్రోన్లతో పాకిస్తాన్ దాడులకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే భారత్ కూడా అంతే దీటుగా వీటిని ఎక్కడికక్కడే కూల్చేస్తోంది. దీంతో ఎక్కడా ఎలాంటి నష్టం జరగలేదు.పాకిస్తాన్ డ్రోన్ల దాడులతో సరిహద్దుల్లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం కూడా సరిహద్దు రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రజల్ని ఇళ్లలో నుంచి బయటికి రావొద్దని హెచ్చరికలు జారీ చేసారు. జమ్మూ, కశ్మీర్ తో పాటు జైసల్మేర్, పంజాబ్, రాజస్తాన్, అమృత్ సర్ ఇలా చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు. మరోవైపు నియంత్రణ రేఖ వెంబడి పలు చోట్ల పాకిస్తాన్ కాల్పుల మోత కొనసాగుతోంది. దీంతో భారత బలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. దీంతో సరిహద్దుల్లోనూ ఉద్రికత కొనసాగుతోంది. దీనిపై ప్రధాని మోడీకి ఎప్పటికప్పుడు త్రివిధ దళాధిపతులు సమాచారం అందిస్తున్నాయి.

# డౌట్ వస్తే కాల్చి పారేయండి

### – ఆర్మీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన కేంద్రం

**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పాకిస్తాన్ బార్డర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దులోని భారత పౌరులను లక్ష్యంగా చేసుకుని పాక్ కాల్పులు జరుపుతోంది. మే 7న అర్థరాత్రి పాక్ జరిపిన కాల్పుల్లో 13 మంది పౌరులు చనిపోయారు. మే 8న అమృత్ సర్ ను టార్గెట్ చేసిన పాక్, మిసైల్ తో దాడి చేసేందుకు ప్రయత్నించింది. అమృత్ సర్ పరిసర ప్రాంతాల్లో మిసైల్ శకలాలు లభ్యమయ్యాయి దీంతో కేంద్రం అలర్ట్ అయ్యింది. సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. అటు పాకిస్థాన్ బార్డర్ లోని రాజస్తాన్, పంజాబ్ బార్డర్ లను మూసివేశారు. రాజస్థాన్,పంజాబ్ లలో బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దులో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే కాల్చివేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. పాకిస్తాన్‌తో 1,037 కి.మీ సరిహద్దును పంచుకునే రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దును పూర్తిగా మూసి వేస్తున్నామని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి కాల్పులు జరపాలని ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారు.జోధ్‌పూర్, కిషన్‌గఢ్ , బికనీర్ విమానాశ్రయాల నుంచి విమానాల రాకపోకలను మంగళవారం వరకు నిలిపివేశారు. సుఖోయ్-30 ఎంకేఐ జెట్‌లు గంగానగర్ నుంచి రాన్ ఆఫ్ కచ్ వరకు వైమానిక గస్తీ నిర్వహిస్తున్నాయి. బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్ , బార్మర్ జిల్లాల్లోని పాఠశాలలు మూసివేయబడ్డాయి, పరీక్షలు వాయిదా వేయబడ్డాయి. పోలీసులు ,రైల్వే సిబ్బంది సెలవులు రద్దు చేశారు.పంజాబ్‌లో, అన్ని పోలీసు సిబ్బంది సెలవులను రద్దు చేశారు. బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

### – వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీర ప్రసాద్
### – సీఐ నేతృత్వంలో పట్టుబడిన మందుబాబులకు ప్రత్యేక కౌన్సిలింగ్





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ప్రమాదకరమైన చర్యలపై వేములవాడ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.ఈ మేరకు శుక్రవారం వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమం విశేషంగా నిలిచింది. గత పది రోజులుగా జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 100 మందికి పైగా పట్టుబడిన మందుబాబులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపే వారి వల్ల అనేక రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికి మొదటిసారి అవగాహన కల్పిస్తామని, కానీ పదే పదే అదే తప్పు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు.కౌన్సిలింగ్ అనంతరం మరోసారి మద్యం సేవించి వాహనాలు నడుపమని మందుబాబులచే ప్రమాణం చేయించి, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజు,తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సీఐ వీర ప్రసాద్ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంచుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## దేవాలయాల సందర్శనలో....

# చల్మెడ లక్ష్మీ నరసింహా రావు





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం,సంకెపల్లి గ్రామంలోని చౌడాలమ్మ,కొడుముంజ గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయాలను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు శుక్రవారం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,మ్యాకల రవి,బూర బాబు, వేణుగోపాల్ రావు,రెడ్డవేని పరుశు రాం,బండారి శ్రీనివాస్, అభిలాష్,గుండెకార్ల నరేష్, బుచ్చయ్య, పరశురాం, రాము గౌడ్, మహేష్ యాదవ్, ఎల్లయ్య,బాలయ్య,మరవేణి ఎల్లయ్య,జింక శ్రీధర్, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు,కొడుముంజ గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు నీలం శేఖర్, రెడ్డవేని పరుశు రాం,సాయి గౌడ్,ముదిరాజ్ కులస్తులు రేగుల పరశురాం,దినగల పరుశురాం,రేగుల మల్లేశం, చంద్రం తదితరులు ఉన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ తో 200 కోట్లపైగా ఆదాయం

**హైదరాబాద్ :** తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో ఎల్ఆర్ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.ఎల్ఆర్ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందిన. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఎల్ఆర్ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత క్షేత్రస్థాయిలో (ఎల్1 క్లియరెన్సు) పరిశీలిస్తారు.ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది హెచ్ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్ఆర్ఎస్ గడువు.. మార్చి 31కే ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్ఆర్ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్ఆర్ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్ఆర్ఎస్ స్కీమ్ వచ్చింది.

## గుట్టలో స్వామివారి జయంతి ఉత్సవాలు ప్రారంభం

**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ స్వామి వారి జయంతి ఉత్సవాలు స్వస్తి వచనంతో ప్రారంభం అయ్యాయి. శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి లక్ష కుంకుమార్చన, తిరు వెంకటపతి అలంకార సేవ జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు..

# పాకిస్తాన్ ప్రధాని పరార్...?

**ఇస్లామాబాద్ :** భారత్ దెబ్బకు పాకిస్థాన్ చేతులు ఎత్తేసింది. ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్ తుక్కుతుక్కు అయినట్టు సమాచారం. ఈ దాడులను తట్టుకోలేక భారత్‌ను ఎదుర్కోలేక పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ దేశం విడిచి పోరిపోవడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ప్రత్యేక చార్టెడ్ ఫ్లైట్‌లో దేశం విడిచి వెళ్లిపోయేందుకు ఆయనకు సహాయక సిబ్బంది హెల్ప్ చేస్తున్నట్టు పాకిస్థాన్ నుంచి వార్తలు వస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో పాకిస్తాన్ చేసిన క్షిపణి, డ్రోన్ దాడులను భారతదేశం భగ్నం చేసింది. దీని తరువాత, భారతదేశం కూడా ప్రతీకారం తీర్చుకునేందుకు లాహోర్, కరాచీతో సహా అనేక ప్రదేశాలలో డ్రోన్ దాడులను నిర్వహించింది. భారతదేశ ప్రతీకార చర్యతో భయపడి ఖంఐ మరోసారి అబద్ధాలు చెప్పింది. ఇస్లామాబాద్‌లో, పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పాకిస్తాన్ పఠాన్‌కోట్, జైసల్మేర్, శ్రీనగర్‌లపై దాడి చేసిందని ఆరోపిస్తూ భారత మీడియా ప్రచారం చేసిన నిరాధారమైన, బాధ్యతారహిత ఆరోపణలను పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తిగా తిరస్కరిస్తోందన్నారు. ఈ వాదనలు పూర్తిగా నిరాధారమైనవి, రాజకీయంగా ప్రేరేపితమైనవిగా చెబుతోంది. పాకిస్తాన్‌ను కించపరిచే లక్ష్యంతో నిరాధారమైన ప్రచార చేస్తున్నారని ఆరోపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు భారతదేశాన్ని ఒప్పించి సంయమనం పాటించేలా సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఎటువంటి విశ్వసనీయ దర్యాప్తు లేకుండా పాకిస్తాన్‌పై పదేపదే ఆరోపణలు చేయడం దురాక్రమణకు ఒక సాకు మాత్రమేనని అంటోంది. తమ ప్రాంతాన్ని మరింత అస్థిరపరచడానికి ఉద్దేశపూర్వక వ్యూహాన్ని పన్నుతున్నట్టు ఆరోపిస్తోంది. ఇటువంటి చర్యలు శాంతికి, ముప్పు కలిగించడమే కాకుండా, రాజకీయ, సైనిక ప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ఉపయోగించుకోవాలనే కోరికను కూడా ప్రతిబింబిస్తాయి అని ఏడుస్తోంది. ఈ ప్రమాదకరమైన ప్రవర్తనపై అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలని, భారతదేశం సంయమనం పాటించి బాధ్యత వహించాలని కోరుతున్నామని పాకిస్తాన్ తెలిపింది. తప్పుడు సాకుతో ఏదైనా చేస్తే పూర్తి సన్నద్ధతో ఎదుర్కొంటామని గాంభీర్యానికి పోతోంది. పాకిస్తాన్ అప్రమత్తంగా ఉందని, శాంతికి కట్టుబడి ఉందని, కానీ రెచ్చగొట్టడానికి, బెదిరించడానికి లేదా తప్పుదారి పట్టించడానికి చేసే ప్రయత్నాలకు భయపడదని ఆయన అన్నారు. దురాక్రమణ చర్యలకు ప్రతిస్పందించే హక్కు పాకిస్తాన్‌కు ఉందని ఈ ఆరోపణలను తీవ్రంగా తిరస్కరించామమన్నారు.

## యుద్ధభూమిలో జవాను
# మురళి నాయక్ వీరమరణం

**- సంతాపం వ్యక్తం చేసిన మంత్రి లోకేష్**

**తాడేపల్లి** అపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని మంత్రి అన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని అన్నారు.

# విశాఖ తీర ప్రాంతంలో అగ్ని ప్రమాదం

రుషికొండ సమీపంలో ఉన్న రామానాయుడు స్టూడియో ఎదురుగా సముద్ర తీరం ని ఆనుకొని ఉన్న తాటి చెట్ల మధ్య చెలరేగిన మంటలు.అగ్ని ప్రమాదంలో సుమారు 30 చెట్లు వరకు ఖాళీ బూడిదైనవి సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్న ఫైర్ సిబ్బంది ఈ అగ్ని ప్రమాదం సహజంగానే జరిగిందా? లేదా మనుషుల నిర్లక్ష్యం వల్ల జరిగిందా అనేది తెలియాల్సిఉంది

# జోహార్ మురళీనాయక్

**అమరావతి** పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కల్గించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం. పాకిస్తాన్ తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. మురళీ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.

## విద్యార్థులారా
# జర భద్రం!

**- విద్యార్థులు వేసవి సెలవుల లో జాగ్రత్తలు వహించాలి.**
**- ముందే సూచనలు చేసిన వన్ టౌన్ సీఐ. ఇంద్రసేనారెడ్డి.**

**గోదావరిఖని:** మైనర్లు, విద్యార్థులు, వేసవి సెలవులలో బంధువులకు ఇంటికి వచ్చిన విద్యార్థులు వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయి.వేసవికాలంలో సెలవులకు ఇంటికి వచ్చిన వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉంది.

ముఖ్యంగా వారికి వాహనాలు చేతికివ్వడం. విహారయాత్రల పేరిట ఇతర ప్రాంతాలలో పోయి ప్రాణాల మీదికి తెచ్చుకున్న సంఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయి. వారిని అదుపులో పెట్టడమే కాకుండా వాహనాలు ఇవ్వకపోవడం ఎంతైనా మంచిది, అంతేకాకుండా పిల్లల చేతికి డబ్బులు ఇవ్వకపోవడం, అర్ధరాత్రి వరకు వాహనాలపై తిరగకుండా చూడవలసిన తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.ప్రమాదాలు జరిగితే ఎవరు ఏం చేయలేరాని జీవితాంతం మానసిక బాధ తప్పదని కొందరు అంటున్నారు.

### డ్రైవింగ్ వస్తే చాలు.

విద్యార్థులకు డ్రైవింగ్ వస్తే చాలు ఏలాంటి రూల్స్ వారికి అవసరం లేదు, లైసెన్సు లేకున్నా, సిగ్నల్స్ తో పని లేకుండా వాహన మీద త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఏలాంటి నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మైనర్లు కు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం కారణంగానే యాక్సిడెంట్లు జరుగుతున్నాయని . పలువురు అంటున్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు నడుపుతున్నారని సంతోషంలో ఉంటున్నారు. కానీ ఏదైనా సంఘటన జరిగినప్పుడు బాధపడాల్సింది కూడా వాళ్లే
తల్లిదండ్రులు వేసవికాలంలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందా అని పలువురు అంటున్నారు.

### హద్దు మీరితే కఠిన చర్యలు.

విద్యార్థులు, మైనర్లు, యువకులు,బంధువుల ఇంటికి వచ్చిన వారు ఎవరైనా హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని స్థానిక వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ముందస్తుగానే హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా వారిపై తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సెల్ మాట్లాడుతూ వాహనం నడిపిన ట్రాఫిక్ రూల్స్ పాటించకపోయిన త్రిబుల్ రైడింగ్ తో పట్టుబడిన వాహనం ఇచ్చిన వారిపై, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వబడుతుంది.
మైనర్లు అర్ధరాత్రి వరకు తిరగబద్దని తల్లిదండ్రులు చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ నిబంధనలుపాటించవలసిన అవసరం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా పట్టుపడితే ఎంతటి వారినైనా
ఉపేక్షించేది లేదు చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

# సరిహద్దు రాష్ట్రాల్లో హై అలెర్ట్..

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య మొదలైన ఉద్రిక్త పరిస్థితులు, ఆపరేషన్ సిందూర్' తర్వాత మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఈ పరిస్థితులు రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణాన్ని నెలకొల్పాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత్ ఆర్మీ దాడి చేసిన సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులను అంతం చేసింది. దీంతో భారత్‌పై పాక్ కూడా ప్రతికార దాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో 15 సైనిక స్థావరాలపై పాక్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది. అప్రమత్తమైన భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది.ఇక తాజాగా జమ్మూ ఎయిర్‌పోర్ట్‌పై పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి దిగింది. అప్పటికే సిద్ధంగా భారత సైన్యం ప్రత్యర్థి డ్రోన్లు, రాకెట్లను సమర్థవంతంగా అడ్డుకొని కూల్చివేసింది. ఈ నేపథ్యంలో జమ్ము నగరం మొత్తం విద్యుత్ అంతరాయం కలిగింది. శత్రు సేనల నుంచి వస్తున్న డ్రోన్లను ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో భారత సైన్యం కూల్చివేసింది. కొన్ని రాకెట్లను కూడా కూల్చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్-పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.జమ్ముకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. గుజరాత్ సముద్ర తీరం వెంబడి భద్రత అప్రమత్తం చేసింది. ఢిల్లీ, హర్యానా, బెంగాల్‌లో రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేసింది. పోలీసులు, పాలనాధికారుల, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులు రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఇవ్వడం కుదరదని ప్రబుత్వం స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సిద్ధంగా ఉండాలని ఉద్యోగస్తులకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలైన జమ్ముకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి. స్కూళ్లను కాలేజీలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీగా భద్రత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హమీపుర్, ఉనా, బిలాస్‌పుర్ భద్రతను పెంచింది. వీటితో పాటు సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల దగ్గర తనిఖీలను ముమ్మరం చేసింది. దేశంలో యుద్ధ వాతావరణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరికలు జారీ చేసింది. అనవసర ప్రయాణాలు చేయొద్దని, అనవసరంగా బయటకు రావొద్దని సూచనలు జారీ చేసింది.పాక్ సరిహద్దుల్లో కీలక ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో పూర్తిగా యుద్ధవాతావరణం నెలకొంది. ముఖ్యంగా జమ్ము, రాజోరీ, ఉధంపూర్, శ్రీనగర్ ప్రాంతాలను చీకట్లు కమ్ముకున్నాయి. జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ వేసిన మిసైల్స్‌ను భారత సైన్యం ఆకాశంలోనే పేల్చేసింది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో బోర్డర్‌కు దగ్గరగా ఉన్న జిల్లాల్లో కఠినమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రత్యేక నిఘా, బ్లాకౌట్‌లు అమలు చేస్తోంది. ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజిల్కా, అమృత్‌సర్, గుర్దాస్‌పూర్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

# రంగంలోకి ఐఎన్‌ఎస్ విక్రాంత్

**ముంబై :** భారత వైమానిక దళం తరువాత, ఇప్పుడు నావికాదళం కూడా రంగంలోకి వచ్చింది. అరేబియా సముద్రంలో మోహరించిన ఎఔా విక్రాంత్ కరాచీని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించడం ప్రారంభించింది. నావికాదళ దాడి కారణంగా, కరాచీ ఓడరేవుతో సహా నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కరాచీతోపాటు ఒర్మారా ఓడరేవులపై క్షిపణులు ప్రయోగించింది భారత్ నావికా దళం.రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, పాకిస్తాన్‌లోని కరాచీ, ఒర్మారా ఓడరేవులపై ఐఎన్‌ఎస్ విక్రాంత్ నుండి అనేక క్షిపణులను ప్రయోగించారు. దీని కారణంగా రెండు ఓడరేవులలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడి కారణంగా, రెండు ఓడరేవు నగరాల చుట్టూ పొగ వ్యాపించింది. ప్రజలు భయాందోళనలతో తీర ప్రాంతాలను వదిలి బంకర్ల లోపలికి పరుగులు తీస్తున్నారు.పాకిస్తాన్ నావికాదళానికి కరాచీ, ఒర్మారాలో స్థావరాలు ఉన్నాయి. వారి ఉన్నతాధికారుల ప్రధాన కార్యాలయాలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు మోహరించిన చోటు ఇదే. ఈ రెండు నావికా స్థావరాలను నాశనం చేయడం ద్వారా, ఎఔా విక్రాంత్ పాకిస్తాన్ నావికాదళాన్ని చాలా వరకు కుంగదీయడంలో విజయం సాధించింది. ప్రస్తుతం భారత నావికాదళ ఆపరేషన్ కొనసాగుతోంది.అరేబియా సముద్రంలో ఐఎన్‌ఎస్ విక్రాంత్ మోహరింపు గురించి పాకిస్తాన్ ఇప్పటికే భయపడింది. ఈ విమాన వాహక నౌకను మోహరించడం అంటే 30 మిగ్ 29కె ఫైటర్ జెట్‌లను ఓవర్ హెడ్‌గా మోహరించడం. ఇది నీటిలో తేలియాడే భారతదేశపు భారీ వైమానిక స్థావరం. ఈ విమాన వాహక నౌకతో పాటు అనేక డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, ఇంధనం నింపే నౌకలు, జలాంతర్గాములు ఉన్నాయి. దీని కారణంగా ఈ యుద్ధనౌకను ఢీకొట్టడం దాదాపు అసాధ్యం.ఐఎన్‌ఎస్ విక్రాంత్ రంగంలోకి దిగితే అది మనుగడ సాగించడం కష్టమవుతుందని పాకిస్తాన్ భయపడింది. దీనికి కారణం పాకిస్తాన్ దగ్గర ఒక్క విమాన వాహక నౌక కూడా లేకపోవడమే. ఈ నౌక ఓతిఉ-29ఐ, ఐజీఎనీల-32, ఓఈ-60ఖీ, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్‌లతో సహా 30 రకాల విమానాలు, హెలికాప్టర్‌లను మోసుకెళ్లగలదు. దీనితో పాటు, ఇది తేలికపాటి యుద్ధ విమానాలను కూడా మోసుకెళ్లగలదు.

# సీపీ బ్రౌన్ గ్రంథాలయ భవనం నిర్మించండి

**- గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్ విజ్ఞప్తి**

**కడప:** కడపలో ప్రాముఖ్యత కలిగిన సీపీ బ్రౌన్ గ్రంథాలయ భవనం నిర్మించమని ఆ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయ అదనపు భవన నిర్మాణం కోసం కొందరు న్యాయమూర్తుల చొరవ వల్ల గత ప్రభుత్వం 2023లో రూ.3-60 కోట్ల నిధులు విడుదల చేసింది. 2024 జనవరిలో నిర్మాణ పనులు చేయడానికి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ంఖఇఙఎఆఅ)కు అనుమతి ఇచ్చింది.

టెండర్లు పూర్తయ్యాయి. కాంట్రాక్టర్‌ని కూడా ఎంపిక చేశారు. కాంట్రాక్టర్ నిర్మాణ సామాగ్రి కూడా సిద్ధం చేసుకున్నారు. పనులు చేయడానికి సిద్ధమై ఏప్రిల్ 29న భూమి పూజ, శంకు స్థాపనకు సిద్ధమై, శిలా ఫలకం, ఆహ్వాన పత్రికల పంపిణీ అన్నీ పూర్తి అయ్యాయి. చివరి క్షణంలో ప్రధాన మంత్రి మోదీ పర్యటన కార్యక్రమం వల్ల భూమి పూజ కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఎప్పుడు అన్నది తెలియని పరిస్థితి. ఈ పనులను ఎప్పుడు మొదలు పెడతారో తెలియడంలేదు. ఆలస్యం అయితే, నిర్మాణ వ్యయం పెరిగిపోతుంది. వానల వల్ల పనులు కూడా జరగవు. ఈ విషయాన్ని పరిశీలించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కడప జిల్లా కలెక్టర్, సీపీ బ్రౌన్ గ్రంథాలయ ప్రధాన పోషకులు డాక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను జానమద్ది విజయ భాస్కర్ కోరుతున్నారు. ఈ గ్రంథాలయం ఇది తెలుగు భాషాభిమానుల ఆస్తిగా ఆయన పేర్కొన్నారు.

# కరెన్సీ నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ** ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శుక్రవారం నాడు కరెన్సీ నగర్ లో పర్యించి ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతంలో పలు రోడ్లకి శంకుస్థాపన, సి. సి కెమెరాలు ప్రారంభించారు. కరెన్సీ నగర్ కాలనీవాసులతో సమావేశమై వారి సమస్య లు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సూచనలు మేరకు విజయవాడ సమగ్ర అభివృద్ధి కోసం డి. పి. ఆర్ సిద్ధం చేయిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ కి ప్రధాన సమస్య ట్రాఫిక్, రోడ్లు, డ్రైనేజ్, స్ట్రామ్ వాటర్.. ఈ సమస్యలను ఎంత ఖర్చు అయినా పరిష్కరిస్తాము. గత ప్రభుత్వం విజయవాడ అభివృద్ధిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించింది.

ఎన్. డి. యే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి విజయవాడ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ మాట్లాడుతూ ఆటోనగర్ కి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తేనే విజయవాడ ట్రాఫిక్ తగ్గుతుంది. సీఆర్డీఏ ఆధ్వర్యంలో ఆటోనగర్ కి ప్రత్యామ్నాయ మార్గాల పనులు మొదలు కాబోతున్నాయి. మూడో డివిజన్ ప్రాంత అభివృద్ధి కోసం ఈ తొమ్మిది నెలల కాలంలోనే తొమ్మిది కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విజయవాడ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నారు. ×విజయవాడకి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి కృషి చేస్తున్నామని అన్నారు.

# జెడ్ ప్లస్ భద్రత కోసం హైకోర్టుకు జగన్

**విజయవాడ** తనకు జెడ్ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించేలా కేంద్ర హోం శాఖను ఆదేశించాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు.

తనకున్న ప్రాణహానిని తాజాగా, స్వతంత్రంగా మదింపుచేసి భద్రతను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత భద్రతాధికారులు, జామర్లు, ఇల్లు, కార్యాలయం వద్ద భద్రత, పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని లేదా సొంత వాహనాన్ని వినియోగించుకొనేందుకు అనుమతిచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ వ్యాజ్యంపై శుక్రవారం విచారణ జరుగనుంది.

# రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

**నల్గొండ** రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు. భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ బారతిలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు.భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతి లో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి , వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80% డైట్ చార్జిలను పెంచామని, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు .అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మోటారు వైర్లను దొంగిలించిన దొంగలు

**చౌటుప్పల్** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం యస్ లింగోటం గ్రామ శివారులోని కురుమ గూడెంలో అర్ధరాత్రి వ్యవసాయ బావుల వద్ద 23 మోటార్ల వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. మొన్న అర్ధరాత్రి 36 మంది రైతుల వ్యవసాయ బావుల వద్ద వైర్లను ఎత్తుకెళ్లిన ఘటన మరువక ముందే అదే గ్రామంలో మళ్ళీ 23 మోటార్ల వైర్లను దొంగిలించారు.ఉదయం పూట వ్యవసాయ బావుల వద్ద వెళ్ళగానే మోటార్లకి వైర్లు లేకపోవడంతో దొంగలు పడ్డారని గమనించిన రైతులు పోలీసుల ఫిర్యాదు చేసారు. దొంగతనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

# ముగ్గురు పోలీసులకు మంత్రి సీతక్క నివాళులు



**వరంగల్** ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుళ్లలో మరణించిన ముగ్గురు పోలీసులకి మంత్రి సీతక్క ఘన నివాళులు అర్పించారు. వరంగల్ జిల్లా కేంద్రంలో వారి మృతదేహాలను సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారుఏ. మరణించిన పోలీసుల కుటుంబాలను ఓదార్చారు మంత్రి సీతక్క.

# పెళ్లి ట్రాక్టర్ బోల్తా..ఇద్దరు మృతి

**గుడివాడ** గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో విషాదం నెలకొంది. పెళ్లి ట్రాక్టర్ బోల్తా ఇద్దరు బాలురు మృతి చెందారు. ఘటనలో మరో ఐదుగురికి గాయాలు అయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. నందివాడ మండలం గాజులపాడులో జరిగిన వివాహ వేడుక ముగించుకొని 20 మందితో తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ జేబులో సెల్ఫోన్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పింది. ప్రమాదంలో ముత్యాల అరుణ్(16), కనకవల్లి అభిషేక్(15) మృతి చెందారు. గుడ్లవల్లేరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్': అద్భుతమైన సైకత శిల్పరూపం

**పూరీ** 'ఆపరేషన్ సిందూర్'లో భారత విజయాన్ని ప్రతిబింబించేలా ఒడిశా సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ అద్భుత శిల్పం రూపొందించారు. పూరీ బీచ్ లో ఆరు అడుగుల ఈ శిల్పంలో భారతమాత నుదుటి సింధూరం శక్తిగా మారి శత్రువును ధ్వంసం చేసిన దృశ్యాన్ని ఆకర్షణీయంగా చూపించారు. "భారత్ మాతా కీ జై.. న్యాయం లభించింది" అనే క్యాప్షన్తో ఈ శిల్పం వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయగా, నెటిజన్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# గాయపడిన వృద్ధురాలకు సహాయం అందించి...మానవత్వం చాటుకున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- రోడ్డు ప్రమాద బాధితురాలినీ తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు...**
**- ఆస్పత్రికి వెళ్లి ప్రమాద బాధిత వృద్ధురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే రాము**

**గుడివాడ 09:** రోడ్డు ప్రమాద బాధిత వృద్ధురాలిని తన వాహనం ద్వారా ఆసుపత్రికి పంపించి... వేగంగా వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకొని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మానవత్వం చాటుకున్నారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో వాహనంపై ఉన్న నందివాడ మండలం పెద్దలింగాల గ్రామానికి చెందిన అచ్చుమ్మ అనే వృద్ధురాలు కింద పడిపోయి, గాయాలతో బాధపడుతుంది. గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో ట్రాక్టర్ ప్రమాద బాధితులను పరామర్శించేందుకు అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..... ప్రమాదాన్ని చూసి, గాయపడిన వృద్ధురాలు పరిస్థితిని గమనించి తన వ్యక్తిగత సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో హుటాహుటిన వృద్ధురాలు అచ్చుమ్మను ఆయన కారులో గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద బాధితురాలికి వేగంగా సహాయం అందేలా ఎమ్మెల్యే రాము ఆసుపత్రి డాక్టర్లకు ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు.విన్నకోట పర్యటన ముగించుకున్న అనంతరం గుడివాడలోని ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న వృద్ధురాలు అచ్చుమ్మను ఎమ్మెల్యే రాము పరామర్శించారు.వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలు ప్రాణాలు కాపాడేందుకు ఎమ్మెల్యే రాము చేసిన సహకారానికి అచ్చమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అంబులెన్స్ వచ్చేవరకు వేచి ఉంటే కొంత ఆలస్యం అయ్యి అచ్చమ్మ పరిస్థితి మరింత విషయం అయ్యేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.అడక్కుండానే సహాయం అందించిన ఎమ్మెల్యేకు అచ్చమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. అచ్చమ్మకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు

# మంథనిలో పెద్ద ఎత్తున శాంతి ర్యాలీ.





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలో భారత యుద్ధములో మరణించిన వీర జవానులకు మద్దతుగా శాంతి ర్యాలీ జరిపి వారి ఆత్మ శాంతికి చిహ్నంగా సంఘీభావ శాంతి ర్యాలీ, మంథని పురవీధుల గుండా భారీగా జనం తరలివచ్చి ఇండియన్ అని నినాదాలు ఇచ్చుకుంటూ టెర్రరిజం నశించాలి, మానవత్వం పరిమళించాలి. అంటూ బిగ్గరగా నినాదాలు చేస్తూ మహిళలు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అఖిలపక్ష నాయకులు అందరు కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఇలాంటి దుష్ట సంఘటనలు పునరావృతం కాకుండా నరేంద్ర మోడీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మద్దతు తెలిపినారు. ఆపరేషన్ సింధూర్ భారత ప్రజలు హర్షించదగ్గ విషయాన్ని సైనిక మహిళలే అధికారులు పాకిస్తాన్కు గడగడ లాడించి. వణుకు పుట్టించారు. నరేంద్ర మోడీ అంటే ఈ విధంగా ఉంటదని ఆ మహిళలు భారతజాతినీ గర్వించదగ్గ విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. భారతదేశంలో అంతర్భాగమైనా పాకిస్తాన్ శత్రు దేశంగా వ్యవహరించడం, భారతదేశ ప్రజలు ముక్తకంఠ ఖండించాలి. భారత దేశ సార్వభౌమాధికారన్నీ ఎవరు శాసించే టానికి అధికారము లేదు. అది భారత ప్రజలకే వర్తిస్తుంది. కాబట్టి మేధావులారా, రాజకీయ నాయకులారా, శాస్త్రవేత్తలేరా, ఇంజనీర్లారా, డాక్టర్లారా, రైతులారా, సామాన్య ప్రజలారా అశేష పీడిత ప్రజలు అందరూ కలిసికట్టుగా పోరాడి ప్రజాస్వామ్యాన్ని ప్రజలందరూ కాపాడి శాంతిని నెలకొల్పాలని పాకిస్తాన్ దుశ్చర్యాలను ప్రజలు ముక్తకంఠంతో దిక్కులన్నీ పిక్కటిల్లె తట్టుగా నినాదించారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలు...! ఎస్ఎఫ్ఐ హెచ్చరిక...!!

- అనుమతులు లేని పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి-ఎస్ఎఫ్ఐ డిమాండ్




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ "జిల్లాలో అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వెలిసి పుట్టుకొస్తున్నాయి. విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.అనుమతి లేని పాఠశాలలను తక్షణమే మూసివేయాలి," అని అన్నారు. "సీబీఎస్ఈ,ఇంటర్నేషనల్, ఒలింపియాడ్,ఐఐటీ, జేఈఈ, లీడ్ వంటి పేర్లతో అనుమతులు లేకుండా అడ్మిషన్లు జరుగుతున్నాయి. విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడమే దీనికి కారణం. రాష్ట్ర వ్యాప్తంగా ఆ చట్టాన్ని అమలు చేయాలని మా డిమాండ్," అని ప్రశాంత్ తెలిపారు.అనుమతులు లేకుండా అడ్మిషన్లు కొనసాగిస్తే రానున్న రోజుల్లో దాడులకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, సభ్యులు సాయి భరత్, శివ, శ్రీధర్, రాబిన్సన్ సాయి తదితులు పాల్గొన్నారు.

## లేబర్ మొబిలైజేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి - కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**ఒంగోలు (ప్రశ్న న్యూస్)** ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతితో పాటు లేబర్ మొబిలైజేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, మండల ప్రత్యేక అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, డ్వామా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పుర్తిచేయాలన్నారు. మే మాసాన్ని ఫారం పాండ్స్ మాసంగా ప్రకటించడం జరిగిందని, ఈ మాసంలో 1680 ఫారం పాండ్స్ నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ మొబిలైజేషన్ లో కొనకనమిట్ల, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, వెలిగండ్ల మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి వున్నాయని, సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 1,376 పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 1080 నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఏపిడిలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

- ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ,
- జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు, పక్కా ప్రణాళిక ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు



**మహబూబాబాద్. (ప్రశ్న న్యూస్)** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ డిమాండ్ కనుగుణంగా ఉన్న కేంద్రాల వద్దకు లారీలను, డీసీఎం తదితర రవాణా సదుపాయాలను సిద్ధంగా ఉంచుకుంటూ. వేగంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం జరుగుతుంది.

క్లస్టర్ ఇన్చార్జులు, జిల్లా యంత్రాంగం కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచనలు ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించి మళ్లీ అవసరం ఉన్నచోట రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు, తొర్రూరు మండలం చర్లపాలెం, హరిపిరాల, తదితర కేంద్రాల నుండి జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, మరిపెడ క్లస్టర్ నుండి డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తూ ఎప్పటికప్పుడు కేంద్రాల నిర్వహణ రవాణా చేయు సందర్భంలో సమన్వయం చేస్తూ ఉన్నారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా సిబ్బందిని టెలిఫోన్ సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో ధాన్యాన్ని తరలించడం కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టారు,కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులతో సంబంధిత అధికారులు సమన్వయం చేస్తూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం తరలించడం జరుగుతుంది.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ గన్ని, సంచులు, తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేసి,పారదర్శకంగా వేగంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తుంది. సహకార శాఖ, సివిల్ సప్లై, వ్యవసాయ, హార్టికల్చర్, ఐకెపి , ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు సంబంధిత సిబ్బంది రైతులతో స్నేహపూర్వకంగా ఉంటూ కొనుగోళ్లు చేస్తున్నారు.

# దబ్బగెడ్డ - డి.శిర్లాం రోడ్డుకు మోక్షమెప్పుడు: కాంగ్రెస్ పార్టీ నాయకులు

## - మూడేళ్లు అవుతున్నా రోడ్డుకు నోచుకోని ప్రజలు



**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు నియోజకవర్గం మక్కువ మండలంలోని దబ్బగెడ్డ - డి.శిర్లాం, కొత్తవలస - డి.శిర్లాం గ్రామాల రహదారుల నిర్మాణానికి మోక్షం ఎప్పుడని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఆ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు సాలూరు నియోజకవర్గం లోని, మక్కువ మండలం లో రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గోతులు ఏర్పడిన దబ్బగెడ్డ - డి.శిర్లాం రహదారిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం వస్తే ఈ రహదారిలో ప్రయాణాలు కష్ట సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా లోవర కండి గ్రామ సమీపంలో నీటి ప్రవాహం అధికమే రోడ్డులో రాకపోకలు దాదాపు నిలిచిపోతాయన్నారు. తక్షణమే అక్కడ కల్వర్టు కట్టి రోడ్డు ఎత్తు చేసి వర్షా కాలానికి ముందే తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. మూడేళ్లు పూర్తి చేసుకున్న రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. ఈ రోడ్డు నిర్మాణం విషయంలో వైసిపి, కూటమి పాలకులు విఫలమయ్యారన్నారు. వారిచ్చిన ఎన్నికల హామీలు గాలిలో కలిసాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే శంబర, మామిడిపల్లి, తోణం, కురుకుట్టి, చెముడు తదితర గ్రామాలకు షార్ట్ కట్ రహదారి ఏర్పడి జిల్లా కేంద్రం దగ్గర అవుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రయాస పడకుండా జిల్లా కేంద్రానికి తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో చేరుకోవచ్చన్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణానికి నియోజకవర్గానికి చెందిన మంత్రి చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ గేదెల కోటి నాయుడు ( వెంకట రమేష్ ) ను కలిసి రోడ్డు స్థితిగతులపై చర్చించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే తమ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తవలస - డి.శిర్లాం రోడ్డును పరిశీలించారు. ఆ రోడ్డు పరిస్థితి కూడా అంతే అన్నారు. కోట్లాది రూపాయలకు కాంట్రాక్టర్ కు కాంట్రాక్టు ఇచ్చి, సకాలంలో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే కాంట్రాక్టర్ పై సంబంధిత పాలకులు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వర్షాకాలానికి ముందే ఆయా రోడ్డులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తమ నియోజకవర్గంలోని రోడ్డు నిర్మాణానికి గిరిజన శాఖ మంత్రి చొరవ చూపాలని కోరారు.

# జోన్ 2లో పర్యటించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం( ప్రశ్న న్యూస్) నగర పాలక సంస్థ జోన్ 2లో 10 వార్డు ప్రాంతాల్ ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. 10 వ వార్డులో ఇందిరా గాంధీ నగర్, రాజీవ్ నగర్ , బి .ఎన్.ఆర్ నగర్ ప్రాంతాలను జీవీఎంసీ అధికారులు,10 వార్డు టిడిపి నాయకులు మద్దెల రాజశేఖర్ తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా ఆదర్శ్ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ప్రదేశం ఎక్కువగా ఉన్నందున వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగి ప్రమాదాలకు గురవుతున్నందున పోలీస్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ట్రాఫిక్ ఐరన్ తగ్గించి మార్గం సులభతరం చేయాలని మేయర్ జోనల్ కమిషనర్ కె .కనకమాలక్ష్మి ను ఆదేశించారు. ఆ సమీపాన పెట్రోల్ బంకు సర్వీస్ రోడ్డు పరిసరాల్లో , ఇందిరాగాంధీ నగర్ ప్రవేశ ద్వారం వద్ద మరమ్మతులు చేపట్టి కాలువలను నిర్మించాలన్నారు. అదే పరిసరాల్లో సర్వీస్ రోడ్లో ఎప్పటినుండో పాత వాహనాలను నిలుపుకున్న వాటిని వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. ఇంద్ర గాంధీ నగర్ లో విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నందున వాటిని పరిశీలించి మార్పు చేసేందుకు చర్యలు చేపట్టాలని, పలు చోట్ల నివాసిత ప్రాంతాల నుండి వచ్చిన కాలువ నీరు కు అడ్డంకులు ఉన్నందున వాటిని సరి చేయాలని, రాజీవ్ నగర్ లో రోడ్లు మరమ్మతు గురైనందున సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు, ఆ ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల విధులను సరిచేసి నిత్యం పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మేయర్ ఆదేశించారు. అనంతరం బిఎన్ఆర్ నగర్ లో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ చేసే వాహనాన్ని తనిఖీ చేసి అందులో తూకాలను స్వయంగా మేయరు పరిశీలించారు. బిఎన్ఆర్ నగర్ కొండవాలు ప్రాంతం సమీపాన ఉన్నందున తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాంతంలో వ్యక్తిగత కొళాయిల పైప్లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నందున మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి నీటికి ఇబ్బంది లేకుండా ప్రతిపాదన చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు కె .వి. ఎన్ .రవికి మేయర్ ఆదేశించారు. ఆ ప్రదేశంలో తుప్పలు పెరిగి ఉన్నందున దోమల వృద్ధి చెందకుండా వాటిని తొలగించాలని, అచ్చటనే ప్రధాన గెడ్డలో పెరిగిపోయి ఉన్న వ్యర్థాలను గమనించి , అస్తవ్యస్తంగా ఆగిపోయి ఉన్న నిర్మాణ పనులు పై ఆరా తీసి, వెంటనే కాంటాక్టర్ ను పిలిపించి , సంబంధించిన పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కార్యనిర్వాహక ఇంజనీర్ శాంతిరాజుకు మేయర్ ఆదేశించారు.

వార్డులో అన్ని ప్రాంతాల్లో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి వార్డును అభివృద్ధిపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు మేయర్ ఆదేశించారు.ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ,పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు ,సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ , ఇ ఇ సుధాకర్, డిసిపి హరిదాసు, ఏసీపి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని( ప్రశ్న న్యూస్)** 2025- 26 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంథని గిరిజన గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని పట్టణంలోని గిరిజన జూనియర్ కళాశాల (బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మొదటి సంవత్సరానికి గిరిజన, గిరిజనేతర బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకొని రాగలరని ఆయన తెలిపారు. వివరాలకై 8333925362 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.

## విశాఖ నగర పరిశుభ్రత , సుందరీకరణకు ప్రాధాన్యత :మేయర్ పీలా శ్రీనివాసరావు




విశాఖ(ప్రశ్న న్యూస్) నగర పరిశుభ్రతకు, సుందరీకరణకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్ యంత్రాన్ని స్వయంగా నడిపి, వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, అలాగే విశాఖకు సు విశాలమైన సాగర తీరం ఉందని ఎంతోమంది పర్యాటకులు, సందర్శకులు విశాఖ నగరానికి వస్తూ ఉంటారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విశాఖ సాగర తీరాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రాధాన్యత నివ్వాలని అధికారులకు సూచించారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్ యంత్రంతో శుభ్రం చేసే వాహనాల పనితీరును, విధానాన్ని పరిశీలించడంతోపాటు స్వయంగా బీచింగ్ క్లీనింగ్ వాహనాన్ని మేయర్ నడిపారు. సాగర తీరంలో అపరిశుభ్రతకు తావివ్వకుండా నిత్యం పారిశుధ్య కార్మికులచే వ్యర్థాలను తరలించి ఆ ప్రదేశాలను పరిశుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, అలాగే వ్యర్థాలు వేయకుండా సందర్శకులు కు, పర్యాటకులకు దుకాణాదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను మేయర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులు, పారిశుద్ధ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచి పరిపాలనతో ముందుకు వెళుతున్నాం: ఎమ్మెల్యే విప్ తంగిరాల సౌమ్య




నందిగామ (ప్రశ్న న్యూస్) కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతోంది.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలినాళ్లలోనే నందిగామ పట్టణ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసాం. నందిగామ పట్టణం పాత బస్టాండ్ బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్ నందు నందిగామ మున్సిపల్ అత్యవసర సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణ బాబు కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. అభివృద్ధికి అర్థం ప్రగతికి సోపానం నందిగామ మున్సిపల్ పాలకవర్గం.వేసవి దృష్ట్యా త్రాగునీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించం, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను క్రమబద్ధీకరించుకుంటూ ముందుకు వెళుతున్నాము. క్షేత్రస్థాయిలో పారదర్శకతతో పనిచేస్తున్నాం ఎక్కడ కూడా రాజీ పడకుండా పార్టీలకు అతీతంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎన్డీఏ పాలనలో నందిగామ పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ శక్తి వంచన లేకుండా పనిచేయటానికి నందిగామ మున్సిపల్ పాలకవర్గం ఎప్పుడు ముందుంటుందని తంగిరాల సౌమ్య గారు తెలియజేశారు.

## జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన**



**హనుమకొండ (ప్రశ్న న్యూస్)** హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజీఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణి లతో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ లో మంచిర్యాల నుండి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుండి విజయవాడ వరకూ నాగపూర్ –విజయవాడ నిర్మించే 163జి గ్రీన్ ఫీల్డ్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ రెండో దశ ప్రాజెక్ట్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. . ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**- రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి**



**అద్దంకి(ప్రశ్న న్యూస్)** అద్దంకి నియోజకవర్గంలోని 33 మంది లబ్దిదారులకు రూ. 34.77 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చిలకలూరిపేట లోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే పేద ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు. అనంతరం అద్దంకి పరిధిలో జరిగే బీటీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో జరిగే రోడ్ల నిర్మాణం, నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ తప్పక ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరు, నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు రోడ్ల నాణ్యత పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దమ్ము చక్రాల వాహనాల వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో సంబంధిత ప్రాంత ప్రజలే బాధ్యతగా తీసుకుని వాహనాల రాకపోకలను కట్టడి చేయాలని కోరారు. తమ ప్రాంత రోడ్లు బాగుండాలంటే దమ్ము చక్రాల వాహనాలను రోడ్లపైకి అనుమతించకుండా అధికారులతో పాటు స్థానికులు చూడాలన్నారు. అదే విధంగా పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి సుమారు రూ.24 కోట్లతో అంచనాలు రూపొందించి నిధుల కోసం సంబంధిత శాఖకు పంపామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి(ప్రశ్న న్యూస్) మండలం, చందలూరు గ్రామంలో శుక్రవారం ఎమ్మెస్ ఎంఈ పార్క్ ప్రారంభించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 11 నెల కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా దర్శి నియోజకవర్గంలో చందలూరు గ్రామంలో పరిశ్రమల అభివృద్ధికి ఎం ఎస్ ఎం ఈ. పార్కు రావడం ఒక మంచి శుభ పరిణామంగా చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో ఒత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంగా ఈ పార్కు ఉపయోగపడగలదు. చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు అవసరమైన అన్ని వస్తువులతో ఈ పార్కులో ప్లాట్ ల కేటాయింపు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిద్వారా వందలాదిమంది పారిశ్రామిక వేత్తలు అవడంతో పాటు వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు కృషి చూస్తున్నాం. ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది. ఇప్పుడిప్పుడే తిరిగి పాలన గాలిలో పెడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళ వలె ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది అని అన్నారు. ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టారు.ఈ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు , ఏపీఐఐసీ అధికారులు, దర్శి మండల ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ , దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మనోహర్ రెడ్డి పరామర్శ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన “గుండా వరలక్ష్మీ””గొట్టం మయాంక్” (18) మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మాజీ కౌన్సిలర్లు మారం కుమార్,జోగిని శంకర్, సిరిగిరి చందు,నీలం శేఖర్ మాజీ ఎంపీటీసీ అయిలవేణి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి మారుపేరు టిడిపి

**- మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి**

**- రాజకీయ నాయకులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నీ ఓటర్ లిస్టే**



**అమరావతి(ప్రశ్న న్యూస్)** అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ అని, కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి డోలా వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారం చేపట్టి ఒక ప్రభంజనం సృష్టించారు. పేదలకు మొదటిసారి పక్కా ఇళ్ళు, జనతా వస్త్రాలు ఇచ్చిన ఘనత టీడీపీదే. నాడు సంక్షోభంలో దుష్టశక్తి నుంచి పార్టీని చంద్రబాబు నాయుడే కాపాడారు. యువగలం పాదయాత్రతో వైసీపీ అరాచకాలు ఎండగడుతూ కార్యకర్తల్లో లోకేశ్ కొత్త ఉత్సాహం నింపారు. అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. టీడీపీ ప్రభుత్వం వచ్చింది కాబట్టే రాష్ట్రంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతోందని ప్రజలు అంటున్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇస్తున్న అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కార్యకర్తలే వల్లే నేతలకు పదవులు, కార్యకర్తల సంక్షేమంపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కార్యకర్తలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పార్టీ అధిష్టానం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. రాజకీయ నాయకులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నీ ఓటర్ లిస్టే. కార్యకర్తలు, బూత్ ఇంచార్జ్ లు ప్రతి ఆరు నెలలకొకసారి ఓటర్ లిస్ట్ పరిశీలించాలి. గత 5 ఏళ్లు రాష్ట్రాన్ని దోచుకునేందుకు వైసీపీ చేయని కుట్రలు లేవు. జగన్ చేసిన మోసాలు, పాపాలకు ఇప్పటికే ప్రజా కోర్టులో శిక్ష పడిందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, చింతలపూడి నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్త పరామర్శించిన అరవింద్‌కు చల్మెడ పరామర్శ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ నియోజకవర్గం,కోనరావుపేట మండలం, కొలనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జలగం అరవింద్ ఇటీవల పాము కాటుకు గురై,హైదరాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం అరవింద్ ఇంటికి వెళ్లి, పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు,బండ నర్సయ్య మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ సాయికిరణ్ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్,మామిండ్ల అంజయ్య,పెద్ది వెంకటేశం, బాబు తదితరులు ఉన్నారు.

# నెల్లూరు విఆర్ కళాశాల పూర్వ వైభవం : పురపాలక శాఖ మంత్రి నారాయణ

**- పి-4 స్ఫూర్తితో నెల్లూరులో నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి కృషి**

**నెల్లూరు( ప్రశ్న న్యూస్)** నగరంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను పి–4 విధానంలో భాగంగా దత్తత తీసుకుని, ఆ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మంత్రి నారాయణ వి ఆర్ సి పాఠశాల పునర్నిర్మాణపనులను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల నిరుపేద కుటుంబాలను పి–4 విధానంలో బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం, స్ఫూర్తితో నెల్లూరు నగరంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. నెల్లూరు నగరంలో బంగారు వ్యాపారులు, కార్పొరేట్ సంస్థలు, ఇతర ఉన్నత వర్గాల సహకారంతో ఒక్కొక్క ఉన్నత కుటుంబం ఒక్కొక్క నిరుపేద కుటుంబానికి తోడ్పాటు అందించి, ఆ కుటుంబం సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు. తాను కూడా కొన్ని కుటుంబాలను పి4 విధానంలో దత్తత తీసుకుంటానని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రథమ స్థానంలో ఉన్న 10 శాతం కుటుంబాలు అట్టడుగున ఉన్న 20శాతం కుటుంబాల అభివృద్ధికి చేయూత ఇవ్వడమే పి–4 ప్రధాన ఉద్దేశం గా మంత్రి వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వి ఆర్ స్కూల్ ను పునః ప్రారంభిస్తున్నామన్నారు. ఈ ఏడాది జూన్ 12 నుంచి అన్ని వసతులు సమకూర్చి పాఠశాలను ప్రారంభిస్తామని, తొలి విడతగా నర్సరీ నుంచి 9వ తరగతి వరకు, వచ్చే ఏడాది పదో తరగతి, ఆపై ఇంటర్ వరకు తరగతులు పెంచుకుంటూపోతామని చెప్పారు. నెల్లూరు నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం విఆర్సి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని అనాథలు, పేదలు, నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తిచేసి జూన్ 12 పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో 1000 మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు, భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద వదిలిపెడతామన్నారు. విఆర్సి సమీపంలో దగ్గరగా ఉన్న విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా సైకిళ్లు కూడా ఉచితంగా అందిస్తామని చెప్పారు ఆ విధంగా వచ్చే విద్యా సంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు. అవసరమైతే 5000 వరకు కూడా విద్యార్థులు చేరేలా అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటి పాత శిథిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేయాలి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమ గౌరి**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమ గౌరీ అన్నారు. జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ సర్వీసెస్ డాక్టర్ సునిత తో కలిసి మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవల మెరుగుదల, తక్కువ సమయంలో అత్యవసర చికిత్స అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సిబ్బందికి నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాల గురించి చర్చించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు, పిల్లలకు టీకా కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమ గౌరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పని చేయాలని, జిల్లా ఆరోగ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేయడానికి ప్రతీ వైద్య సిబ్బంది తమ పాత్రను నిబద్ధతతో నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తూడి లచ్చన్న



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండల కేంద్రంలో, శుక్రవారం జరిగిన చెందిన టీఎల్ యువసేన సభ్యుడు కంకణాల వెంకటేష్ వివాహానికి ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# అల్లు వారబ్బాయిని పెళ్లెప్పుడు అని అడిగిన సుమ.. షాకింగ్ సమాధానం ఇచ్చాడుగా..!



శ్రీ విష్ణు నటిస్తున్న తాజా చిత్రం సింగిల్. ఈ మూవీకి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల కాగా, ఇది భారీ అంచనాలు పెంచింది. అయితే తాజాగా సింగిల్ ప్రమోషన్స్ లో భాగంగా టాలీవుడ్ సింగిల్స్‌ని గెస్ట్‌లుగా పిలిచి ఫన్నీ ప్రశ్నలు వేశారు. ఈ క్రమంలో భాగంగా అల్లు శిరీష్‌ని యాంకర్ సుమ పెళ్లి ఎప్పుడు అని అడిగేసింది. మా అమ్మానాన్నలకంటే ఎక్కువగా మీరే అడుగుతున్నారు.. ఏమైనా సంబంధాలు చూస్తారా? అని సుమకి శిరీష్ కౌంటర్ వేశాడు. అంతేకాకుండా తనకి సింగిల్ లైఫ్ చాలా బాగుంది అని, పెళ్లి చేసుకోవద్దని చాలా మంది చెబుతున్నారని శిరీష్ అన్నాడు. తన తండ్రి అల్లు అరవింద్ కూడా పదేళ్ల నుండి పెళ్లి చేసుకోమని వెంటపడుతున్నాడట. అయితే పెళ్లి చేసుకోమని ఎంత అడిగిన శిరీష్ మాత్రం మూవీపై ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. పెళ్లి కంటే సింగిల్‌గా ఉంటేనే బాగుంటుందని అల్లు శిరీష్ అంటున్నాడు. మీ ఇంట్లోనే బెస్ట్ ఎగ్జాంపుల్ ఉంది.. బన్నీ పెళ్లి చేసుకుని హాయిగా ఉన్నాడు కదా అని సుమ అంటే.. నేను సింగిల్‌గా కూడా హ్యాపీగానే ఉన్నాను కదా అని రివర్స్ పంచ్ వేశాడు శిరీష్. దాంతో శిరీష్ ఇక తన నిర్ణయం మార్చుకునేలా కనిపించడం లేదంటూ హ్యాండ్సప్ అనేసింది సుమ. సారీ అరవింద్ గారు.. మీరు పదేళ్ల నుంచి చేయలేనేది నేను ఒక్క ఈవెంట్‌లో ఎలా చేయగలను అంటూ అక్కడినుండి వెళ్లిపోయింది సుమ. శిరీష్ ఇంకా సింగిల్ లైఫ్‌నే కోరుకుంటున్నాడని, అందుకే శిరీష్‌ను సింగిల్స్‌కు బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పేసింది సుమ. ఒకప్పుడు డిఫరెంట్ లుక్‌తో కనిపించే అల్లు శిరీష్ ఇప్పుడు వెరైటీ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. తన లుక్‌ను, హెయిర్ స్టైల్‌ను పూర్తిగా మార్చేశాడు. ఏదైనా సినిమా కోసం ఇలా మారిపోయాడా? లేదంటే నార్మల్‌గానే లుక్ ఛేంజ్ చేశాడా? అన్నది తెలియాల్సి ఉంది. ఊర్వశీవో రాక్షసివో సినిమా షూటింగ్, ప్రమోషన్స్ టైంలో అను ఇమాన్యుయేల్‌తో క్లోజ్‌గా ఉన్నారని, వారిద్దరు పెళ్లి చేసుకోనున్నారని ప్రచారం జరిగింది. కాని అవన్నీ

# ఆపరేషన్ సిందూర్..
## రష్మిక మందన్న ఆసక్తికర పోస్టు



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంక్లిష్ట సమయంలో ప్రముఖ సినీ నటి రష్మిక మందన్న ఒక ఆసక్తికరమైన పోస్టు చేశారు. ఆమె సామాజిక మాధ్యమాల ద్వారా భారత సైన్యానికి తన మద్దతును తెలియజేశారు.రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో భారత సైన్యానికి మద్దతుగా పలు పోస్టులను పంచుకున్నారు. రెచ్చగొట్టే చర్యలకు, ఆత్మరక్షణ కోసం అవసరమైన ప్రతిఘటనకు మధ్య ఉన్న నైతిక విలువల గురించి ప్రస్తావిస్తూ ఒక పోస్ట్‌ను ఆమె రీషేర్ చేశారు. "శాంతిని కోరుకోవడం అంటే నిశ్శబ్దంగా ఉంటూ హానిని అంగీకరించడం కాదు" అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించాలని ఆమె అభిప్రాయపడ్డారు.మరొక స్టోరీలో, నైజీరియన్ రచయిత్రి చిమామండ అడిచే ప్రసంగానికి సంబంధించిన వీడియోను రష్మిక పంచుకున్నారు. ఎల్లప్పుడూ మంచిగా ఉండటం ద్వారా ప్రపంచాన్ని మెరుగ్గా మార్చలేమనే భావాన్ని ఆ వీడియో తెలియజేసింది. "దయతో ఉండండి. కానీ అవసరానికి మించి మంచిగా ఉండకండి" అనే వ్యాఖ్యతో ఆమె ఆ వీడియోను షేర్ చేశారు. ఈ పోస్టుల ద్వారా రష్మిక పరోక్షంగా దేశ రక్షణ చర్యలకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.శ్రద్ధా కపూర్, కంగనా రనౌత్, అనుపమ్ ఖేర్, వీర్ దాస్ వంటి పలువురు ఇతర సినీ ప్రముఖులు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా భారత సాయుధ బలగాలకు సంఘీభావం తెలుపుతూ, "జై హింద్" అంటూ మద్దతు ప్రకటించారు.



# హారర్ చిత్రంతో హాలీవుడ్‌లోకి కంగనా రనౌత్ ఎంట్రీ

లాస్ ఏంజిల్స్ : హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది కంగనా రనౌత్ ఓ హారర్ ఫిల్మ్‌లో ఆమె నటిస్తోంది. బ్లెస్డ్ బీ ద ఈవిల్ చిత్రంలో కంగనా నటించనున్నది. తనూ వెడ్స్ మనూ, ఫ్యాషన్, క్వీన్, తలైవీ లాంటి చిత్రాల్లో నటించిన బాలీవుడ్ క్వీన్ ఇప్పుడు హాలీవుడ్‌లో తన పర్ఫార్మెన్స్ ఇవ్వనున్నది. స్కార్లెట్ రోజ స్టాలోన్‌తో కలిసి కంగనా ఆ చిత్రంలో తన పాత్రను పోషించనున్నది. యాక్షన్ హీరో సూపర్ స్టార్ సిల్వస్టర్ స్టాలోన్ కుమార్తె స్కార్లెట్ రోజ్ స్టాలోన్.ఈ ఫిల్మ్‌లో టీన్ వోల్ఫ్ నటుడు టైలర్ పోసే కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనురాగ్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. స్క్రీన్ ప్లే గాథ తివారీ. ఈ చిత్రాన్ని ఇద్దరు కలిసి ప్రొడ్యూస్ చేయనున్నారు. హారర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఈ వేసవిలోనే షూటింగ్ ప్రారంభంకానున్నది. విదేశీ చిత్రాలపై 100 శాతం పన్ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ఈ చిత్రాన్ని అమెరికాలనే షూట్ చేయనున్నారు.

# 'శుభం' సినిమా రివ్యూ



సాధారణంగా సినిమాల్లో చివరికి 'శుభం' కార్డు పడుతుంది.. కానీ అదే శుభంను టైటిల్‌గా ఓపెనింగ్ కార్డ్‌గా తీసుకొస్తూ.. ప్రముఖ కథానాయిక సమంత తొలిసారిగా సినీ నిర్మాణంలోకి అడుగుపెడుతూ ఓ చిత్రాన్ని నిర్మించారు. నూతన నటీనటులతో ఆమె ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జోనర్‌లో నిర్మించారు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. హారర్ కామెడీగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంత వరకు మెప్పించింది? నిర్మాత సమంతకు 'శుభం' సక్సెస్‌నిచ్చిందా? 'శుభం'లో ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఎంత వరకు ఉన్నాయి? రివ్యూలో తెలుసుకుందాం. **కథ:** భీమునిపట్నానికి చెందిన శ్రీను (హర్షిత్ మల్లిరెడ్డి) ఆ ఊరిలో కేబుల్ టీవీ కనెక్షన్‌లు ఇస్తుంటాడు. కేబుల్ టీవీ నెట్‌వర్క్‌ను నడిపిస్తుంటాడు. అతని స్నేహితులు (గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి)తో కలిసి హాయిగా సరదాగా జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే అప్పుడప్పుడే ఆ రోజుల్లో డీటీహెచ్ డిష్‌లు వస్తుంటాయి. ఇక శ్రీను కేబుల్ వ్యాపారానికి డిష్ కుమార్ ( వంశీధర్ గౌడ్) పోటీగా డిటీహెచ్‌ల కనెక్షన్‌ల వ్యాపారం ప్రారంభిస్తాడు. ఊరిలో జనాలకు ఆ డీటీహెచ్‌లను అలవాటు చేయడం మొదలుపెడతాడు. ఈ తరుణంలోనే శ్రీనుకు బ్యాంక్‌లో జాబ్ చేసే శ్రీవల్లి (శ్రియ కొంతం)తో పెళ్లి జరుగుతుంది. పెళ్లి జరిగిన తొలిరోజు రాత్రే శ్రీనుకు వింతగా, భయంకరంగా అనిపించే అనుభవం ఎదురవుతుంది. భార్య శ్రీవల్లి టీవీలో వచ్చే డైలీ సీరియల్స్ చూస్తూ విచిత్రంగా ప్రవర్తిస్తుంటుంది. శ్రీనుతో పాటు ఇద్దరూ స్నేహితుల ఇళ్లలోనూ ఇదే పరిస్థితి ఉంటుంది. వాళ్ల ఇంట్లో కూడా వాళ్ల భార్యలు కూడా రాత్రి 9 గంటలు గడవగానే టీవీ సీరియల్ చూస్తూ తమలో ఏవో ఆత్మలు ప్రవేశించినట్లుగా వింతగా బిహేవ్ చేస్తారు. ఈ ఆత్మల సమస్యల పరిష్కారం కోసం వాళ్లు మాయ మాతాశ్రీ (సమంత) దగ్గరికి వెళతారు. అయితే అసలు ఎందుకిలా జరగుతోంది? జన్మ జన్మల బంధం అనే టీవీ సీరియల్‌కి ఆత్మలకు ఉన్న రిలేషన్ ఏమిటి? ఈ ఆత్మల సమస్య కోసం మాయ మాతా శ్రీ ఎలాంటి సలహా ఇచ్చింది? అసలు ఆత్మల నుంచి ఆ ఊరి మహిళలకి విముక్తి లభించిందా? అసలు ఏం జరిగింది? అనేది మిగతా కథ. విశ్లేషణ: హారర్ కామెడీ జోనర్‌లు అనేవి ఎవర్‌గ్రీన్ కాన్సెప్ట్‌లు. ఈ కాన్సెప్ట్‌ల్లో ఆసక్తి రేకెత్తించే కథాంశానికి హిలేరియస్ కామెడీని జత చేసి కొంచెం భయపెడితే చాలు తప్పకుండా ఆ సినిమాలకు ఆదరణ ఉంటుంది. ఈ కోవలోనే ఈ చిత్రం విషయంలో దర్శకుడు ఓ హారర్ కామెడీకి కావాల్సిన హంగులు అన్నిసమపాళ్లలో రెడీ చేసుకున్నాడు. సాదారణంగా మహిళలు ఎక్కువగా కనెక్ట్ అయ్యే టీవీ సీరియల్ నేపథ్యం తీసుకోవడం ఈ చిత్రానికి మంచి ప్లస్ అయ్యింది. అంతేకాదు కథలో ట్విస్టులు కూడా ఉత్కంఠను కలిగించే విధంగా ఉన్నాయి. అయితే ఈ కాన్సెప్ట్‌ను డీల్ చేయడం కూడా అంతా ఈజీ కాదు. కథ అనుకున్నప్పుడు ఉన్న విజువలైజేషన్‌కు అది తెరమీదికి తీసుకొచ్చే సమయానికి ఉన్న కంటెంట్‌కు తేడా ఉంటుంది. ఈ సినిమా విషయంలో కూడా దర్శకుడు స్క్రీన్‌ప్లేను మరింత బలంగా రాసుకుంటే సినిమా మరింత రక్తికట్టేది. కామెడీని పండించినంత తేలికగా హారర్ సన్నివేశాలను స్క్రీన్ మీద ప్రజెంట్ చేయలేకపోయాడు. అందుకే సినిమా అక్కడక్కడ స్లోగా నత్తనడకన సాగుతుంది. ముఖ్యంగా పాత్రల పరిచయ సన్నివేశాలు చాలా లెంగ్తీగా అనిపించాయి. శ్రీను ఫస్ట్ నైట్ దగ్గర్నుంచీ మాత్రమే కథ ఊపందుకుంటుందని అందరూ భావిస్తారు. అయితే ఆ తరువాత కూడా చూపించిన సన్నివేశాలే మళ్లీ మళ్లీ చూపించిన ఫీల్ కలగడంతో సినిమాపై ఆసక్తి సన్నగిల్లుతుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్యాంగ్ సినిమాకు ప్లస్ అయ్యే విధంగా రాసుకున్నారు. ఇంటర్వెల్‌కు ముందు వచ్చే సన్నివేశం వల్లే సెకండాఫ్‌కు ఇంట్రెస్ట్ కలిగిస్తుంది. అయితే ఈ సినిమా కాన్సెప్ట్ పరిధి చాలా తక్కువగా ఉండటంతో కొన్ని సన్నివేశాలు తప్పనిసరి పరిస్థితుల్లో సాగదీసిన ఫీల్ కలుగుతుంది. ముఖ్యంగా సెకండాఫ్‌లో కథ అక్కడక్కడే, ఒకే సన్నివేశం చుట్టూ తిరుగుతున్నట్లుగా అనిపిస్తుంది. ఆల్ఫా మేల్ అనే అంశాన్ని మరింత వాడుకుంటే సినిమాను ముందుకు నడిపించడంలో వేగం కనిపించేది. అయితే ఓవరాల్‌గా ఈ చిత్రం ఫ్యామిలీతో కాస్త నవ్వుతూ.. భయపెడుతూ చూసి ఎంజాయ్ చేసే విధంగా ఉండటం సినిమాకు కలిసొచ్చే అంశం. నటీనటుల, సాంకేతిక నిపుణుల పనితీరు: నూతన నటీ నటులు ఫర్వాలేదనే స్థాయిలో మాత్రమే నటించారు. అయితే కొన్ని సన్నివేశాల్లో వాళ్ల నటన మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది. మాయా మాతాశ్రీ పాత్రలో సమంత తనదైన శైలిలో వినోదం పండించారు.టెక్నికల్‌గా సినిమా ఉన్నతంగా ఉంది. పాటలు కూడా సిట్యువేషనల్‌గా ఉన్నాయి. దర్శకుడు కొన్ని సన్నివేశాలను మరింత బలంగా రాసుకుంటే, వాటిని ప్రభావవంతంగా తెరపైకి తీసుకొస్తే సినిమా స్థాయి ఖచ్చితంగా మరో మెట్టు పైనే ఉండేది. రెగ్యులర్ హారర్ కామెడీ సినిమాలు చూసే వారికి, కొత్త ప్రయత్నాలను ఆదరించే ప్రేక్షకులకు ఈ సినిమా సంతృప్తినిస్తుంది. ఎటువంటి అంచనాలు లేకుండా ఈ వేసవిలో టైమ్‌పాస్ కోసం అయితే 'శుభం'ను చూడొచ్చు.

# నా పిల్లలను అలా మాత్రం పెంచను: ఇలియానా



ఒకప్పుడు తెలుగు తెరపై అగ్ర కథానాయికగా వెలుగొందిన గోవా సుందరి ఇలియానా ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై పూర్తి దృష్టి సారించారు. త్వరలోనే రెండో బిడ్డకు ఆమె జన్మను ఇవ్వబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన ఇలియానా, పిల్లల పెంపకం మరియు నిజమైన ప్రేమ గురించి తన అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు.కెరీర్‌లో ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడే తెలుగు చిత్రసీమకు దూరమై, బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఇలియానా, అక్కడ కూడా పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. అయితే, గత కొంతకాలంగా సినిమాలకు విరామం ప్రకటించిన ఆమె, తన వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిర్వహించిన ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఇలియానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక అభిమాని, "పిల్లలు మంచిగా పెరగాలంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి?" అని ప్రశ్నించారు. దీనికి ఇలియానా ఎంతో పరిణతితో కూడిన సమాధానమిచ్చారు."ప్రేమను 'సంపాదించుకోవాలి' అనే భావనతో మాత్రం నా పిల్లల్ని పెంచను. ఎందుకంటే, అది నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి" అని ఇలియానా తెలిపారు. "ప్రేమ అనేది స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చే వస్తువు కాదు. గౌరవం, ఆనందంలాగే ప్రేమ కూడా సహజంగా, స్వచ్ఛంగా ఉండాలి" అని ఆమె వివరించారు."నా పిల్లలను దయగల వ్యక్తులుగా, ఎల్లప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేలా పెంచాలనుకుంటున్నాను. ప్రతి తల్లిదండ్రులూ కోరుకునేది ఇదేనని నేను భావిస్తున్నాను. పిల్లలు తమ తల్లిదండ్రులచే ఎంతగా ప్రేమించబడుతున్నారో వారికి తెలిసేలా చేయడానికి నా వంతు కృషి చేస్తాను. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, భావోద్వేగాలను నేను ఎంతగానో ఇష్టపడతాను" అని ఇలియానా తన మనసులోని మాటను పంచుకున్నారు.

# పింఛన్ సొమ్ముతో మొక్కులు తీర్చిన బామ్మ

## – పిలిచి కాళ్లు మొక్కిన పవన్

- 96 ఏళ్ల వీరాభిమాని పోతుల పేరంటాలుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భోజనం
- పేరంటాలు కోరిక మేరకు జనసేన క్యాంపు కార్యాలయానికి ఆహ్వానం
- ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు, చీర బహూకరణ





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోమారు తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తన పట్ల అపారమైన అభిమానం కలిగిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి ఆయన భోజనం చేసి, ఆమె ఆనందానికి కారణమయ్యారు. కాకినాడ జిల్లాకు చెందిన పేరంటాలు, పవన్ కల్యాణ్‌తో భోజనం చేయాలనే తన చిరకాల వాంఛను వ్యక్తం చేయగా, ఉప ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఆమెను జనసేన క్యాంపు కార్యాలయానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, పేరంటాలు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ఆమెతో కలిసి భోజనం చేశారు. అంతేకాకుండా, ఆ వృద్ధురాలికి లక్ష రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించి, కొత్త చీరను కూడా బహూకరించారు. ఉప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తమ ఇంటి మనిషిలా కలిసి భోజనం చేయడం, ఆప్యాయంగా పలకరించడంతో పేరంటాలు సంతోషం వర్ణనాతీతం. ఈ అపురూప దృశ్యాలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. కాకినాడ జిల్లా, కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన పోతుల పేరంటాలు, పవన్ కల్యాణ్ మరియు జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 సార్వత్రిక ఎన్నికలలో పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, పేరంటాలు తమ గ్రామంలోని వేగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, పొర్లు దండాలు సమర్పించారు. పవన్ గెలుపొందితే అమ్మవారికి వెండి గరగ చేయించి సమర్పిస్తానని కూడా మొక్కుకున్నారు. ఎన్నికలలో పవన్ కల్యాణ్ ఘనవిజయం సాధించడంతో, తన మొక్కును తీర్చేందుకు పేరంటాలు సిద్ధమయ్యారు. తనకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న పింఛను డబ్బుల నుంచి ప్రతినెలా రూ.2,500 చొప్పున దాచిపెట్టారు. అలా 2025 మే నెల నాటికి రూ.27,000 సమీకరించి, ఆ మొత్తంతో వేగులమ్మ తల్లికి వెండి గరగ చేయించి సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ క్రమంలోనే, పవన్ కల్యాణ్‌ను కలిసి ఆయనతో భోజనం చేయాలనే తన కోరికను స్థానిక నాయకుల వద్ద వెల్లడించారు. ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో, ఆయన వెంటనే స్పందించి పేరంటాలును క్యాంపు కార్యాలయానికి పిలిపించి, ఆమె ఆకాంక్షను నెరవేర్చారు. ఈ ఘటన పవన్ కల్యాణ్ అభిమానుల పట్ల చూపే ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.

# విజయ పథంలో తెలంగాణ రాష్ట్ర డెయిరీ

## – నష్టాల బాట నుంచి విజయ డెయిరీ నీ లాభాల వైపు
## – జోడు ఎడ్ల బండి లాగా ప్రగతి పథంలో నడిపిస్తున్న డెయిరీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్





**తార్నాక (ప్రశ్న న్యూస్)** 6 నెలల వ్యవధిలో నే ప్రభుత్వ సహకారం తో పాలన పరమైన, విధానపరమైన నిర్ణయాలతో సంస్థను నమ్ముకొని ఉన్న పాడి రైతులకు, వినియోగదారులకు, ఉద్యోగులకు మంచి పాలన అందిస్తూ సంస్కరణలు చేపట్టారు. ముఖ్యంగా 3 విషయాలను కొలమానంగా తీసుకొని సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితినీ గాడిలో పెట్టే దిశగా ఎం డి అహర్నిశలు శ్రమిస్తున్నారు. 1) పాల సేకరణ మరియు నాణ్యత 2) పాల మరియు పాల ఉత్పత్తులు అమ్మకాలు 3) రోజువారి ఖర్చుల నియంత్రణ సంస్థ మనుగడ దృశ్య గత నెల పాల సేకరణ ధరలను సవరించి దేశంలోనే అత్యాధిక పాల ధరలు పాడి రైతులకు అందిస్తున్నారు. విజయ పాల ఉత్పత్తులను ప్రభుత్వ సంస్థలకు, దేవాలయాలకు, పాఠశాలలకు సరఫరా అయ్యేలా డెయిరీ చైర్మన్ చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ సహకారం తో అమ్మకాలు పెంచే దిశగా ప్రణాళికలు చేస్తున్నారు. నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు వినియోగదారులకు అందించాలనే సంకల్పంతో 250 కోట్లతో నిర్మించిన అధునాతన కర్మాగారం రావిర్యల లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చారు. పాడి రైతులకు గిట్టుబాటు అందించాలనే సంకల్పంతో ఈ నెల 1 తారీకు నుంచి పాల అమ్మకాల ధరలను సవరించారు. లాలాపేట డైరీ నుండి 5 లక్షల లీటర్లు రావిరాల డైరీ నుండి 5 లక్షల లీటర్లు ఉత్పత్తి చేసి ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందించాలని లక్ష్యాన్ని అధికారులు నిర్ణయించుకున్నారు.

ప్రభుత్వ ఆదేశానుసారం మెగా డెయిరీ నీ పూర్తిస్థాయి నిర్వహణ చెయ్యాలనే ఉద్దేశంతో సాధ్యమైనమేర ఉత్పత్తులను రావిరాల కి తరలిస్తూ దానికి సరిపడా సిబ్బంది, ఉద్యోగులను అవసరరీత్య తరలిస్తూ క్రమంగా నిర్వహణ ఖర్చులు తగ్గించే దిశగా యాజమాన్యం ప్రణాళికలు చేస్తున్నారు. అదేవిధంగా త్వరలోనే జంట నగరాలలో అత్యాధిక సంఖ్య లో విజయ తెలంగాణ డెయిరీ పార్లర్ లు నిర్వహించే దిశగా జిహెచ్ఎంసి సహకారం కొరకు ప్రభుత్వంతో చర్యలు చేపడుతున్నారు. ఇట్టి దిద్దుబాటు చర్యలు జీర్ణించుకోలేక కొద్ది మంది సిబ్బంది సంస్థ యొక్క అభివృద్ధిని నిర్వీర్యం చెయ్యాలని ప్రయత్నాలు సాగిస్తున్నారని పలువురు ఉద్యోగులు, సిబ్బంది వాపోతున్నారు. ప్రతి ఒక్కరి సహకారం అందిస్తే తెలంగాణ విజయ డైరీ ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకురావడానికి ఇటు అధికారులు అటు సిబ్బంది కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అనుభవం అంతేగా



## – చంద్రబాబుతో పెట్టుకుంటే అంతేనా.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు

## ‘ఆపరేషన్ సిందూర్’ విజయంపై
# మోహన్ భగవత్ హర్షం

### – కేంద్ర ప్రభుత్వం, భారత సైనిక దళాలకు అభినందనలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత బలగాలు చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతం కావడంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య ద్వారా ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిన భారత సైనిక దళాలను, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. దేశ భద్రతను కాపాడే క్రమంలో పాకిస్థాన్‌పై కఠిన చర్యలు, అవసరమైతే దాడులు కూడా తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. కర్ణాటకలోని బెళగావిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఒక హేయమైన, పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దీనికి ప్రతిస్పందనగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా పాకిస్థాన్‌కు భారత్ సరైన రీతిలో బుద్ధి చెప్పిందని అన్నారు. “ఈ ఆపరేషన్, పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయడమే కాకుండా, దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని ఇనుమడింపజేసింది” అని పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత సైనిక బలగాలు తీసుకుంటున్న అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో భారతీయులందరూ ఏకతాటిపై నిలిచారని, దేశం మొత్తం సైన్యానికి అండగా ఉందని మోహన్ భాగవత్ అన్నారు. భారత సరిహద్దుల్లోని దేవాలయాలు, పౌర నివాసాలపై పాకిస్థాన్ సైన్యం జరుపుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ పౌరులందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను, హెచ్చరికలను పాటించాలని సూచించారు. ఇలాంటి సమయాల్లోనే దేశ వ్యతిరేక శక్తులు పన్నే కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ భద్రతను పరిరక్షించుకోవడానికి పౌరులందరూ సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

## ఉగ్రవాదులను చంపుతుంటే
# మీకేంటి బాధ

### – మతం చూసి దాడులు చేసినప్పుడు ఎక్కడున్నారు?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, వారికి మద్దతు పలికే శక్తులపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. భారత్ నిజంగా యుద్ధానికి సిద్ధపడితే ప్రపంచ పటం నుంచి పాకిస్థాన్ అదృశ్యమవుతుందని ఆయన హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ శాంతిని కోరుకుంటున్నందునే ఇన్ని రోజులుగా యుద్ధ వాతావరణం తలెత్తలేదని, దేశం గొప్ప సంయమనం పాటిస్తోందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ‘వన్ నేషన్ వన్ ఎలక్షన్’ కార్యక్రమంపై అవగాహన సదస్సులో పాల్గొన్న సందర్భంగా రఘునందన్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. గత మూడు రోజులుగా ‘ఆపరేషన్ సింధూర్’ పేరిట ధర్మయుద్ధం జరుగుతుంటే, ఈ దేశంలోనే ఉంటూ కొందరు దానిని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. వీరిలో కమ్యూనిస్టులు, వివిధ రంగుల జెండాలు కలిగిన నాయకులు, పాత్రికేయుల ముసుగులో కొందరు అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. “ఉగ్రవాదులను హతమారుస్తుంటే వీరికి ఎందుకు అంత బాధ? మతం చూసి మరీ దాడులు చేస్తుంటే ఈ మేధావులు ఎక్కడ ఉన్నారు? నిరంతరం హత్యలు జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా?” అని రఘునందన్ రావు ప్రశ్నించారు. కాళ్లకు పారాణి ఆరకముందే సింధూరం కోల్పోయిన ఆడబిడ్డల ఆవేదనను ప్రస్తావిస్తూ, వారి ఆర్తనాదాల వల్లే ఇద్దరు మహిళలు ధర్మ యుద్ధానికి సారథ్యం వహించారని తెలిపారు. ఈ దాడుల్లో ఏ ఒక్క పాకిస్థానీ సామాన్యుడినీ లక్ష్యంగా చేసుకోలేదని, కేవలం ఉగ్రవాదుల స్థావరాల పైనే దాడులు జరిగాయని స్పష్టం చేశారు. దేశం చూపిస్తున్న సహనాన్ని చేతకానితనంగా భావిస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

### వాళ్లను ఎప్పుడు పంపించివేస్తున్నారు?

రాష్ట్రంలో నివసిస్తున్న రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు, పాకిస్థానీలను ఎప్పుడు పంపించివేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రఘునందన్ రావు ప్రశ్నించారు. ర్యాలీలు నిర్వహించడం ద్వారా మద్దతు లభించదని, దేశ సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రభుత్వ ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కొందరు ప్రొఫెసర్లు దేశ సంపదతో జీతాలు పొందుతూ ఉగ్రవాదుల పట్ల ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఉగ్రవాదులకు మద్దతు పలికే వారందరూ దేశద్రోహులతో సమానమని, కన్నతల్లికి అన్నం పెట్టని వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588